తహసీల్ ఎదుట సీపీఎం ఆందోళన

చేర్యాల తహసీల్ ఎదుట ఆందోళన చేసి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, మార్చి 12 : నీటి వనరుల వినియోగంపై ప్రభుత్వంతో పాటు ఇరిగేషన్ అధికారులకు ముందుచూపు లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో అవేదన వ్యక్తం చేశారు. చేర్యాల ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎండీ. సమీర్‌అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట్‌మావో మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని,రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే గోదావరి జలాలతో తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను నింపాలన్నారు.కార్యక్రమంలో నాయకులు బండకింది అరుణ్‌కుమార్, దాసరి ప్రశాంత్, రాళ్లబండి నాగరాజు, మోకు దేవేందర్‌రెడ్డి, నాగపురి కనకయ్య, రమేశ్, కుమార్, శ్రీహరి, ప్రభాకర్, నర్సిరెడ్డి, భాస్కర్, శోభ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే అండ

చేర్యాల, మార్చి 12 : మండలంలోని ముస్త్యాల బీఆర్ఎస్ మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలు పెద్దింటి కౌసల్య భర్త చంద్ర మౌళి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మీస పార్వతి ద్వారా రూ.5వేలను ఎమ్మెల్యే పల్లా పంపించారు. మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపించిన డబ్బులను మృతుడి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్

బహుమతి అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్

సిద్దిపేట టౌన్, మార్చి 12 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కోర్టు సమావేశ మందిరంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా లీగల్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి రఘురామ్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి మురళీమోహన్ మాట్లాడుతూ..మహిళలను చిన్న చూపు చూడవద్దని, వారి పట్ల గౌరవంగా ఉండాలన్నారు. అంతకు ముందు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, క్యారం, చెస్,క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను న్యాయమూర్తి రఘురామ్ ప్రదానం చేశారు.కార్యక్రమంలో జడ్జీలు మిలింద్ కాంబ్లే, చందన, శ్రావణీయాదవ్,సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల పాత్ర ఎనలేనిది

కొమురవెల్లి, మార్చి 12 : సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని ఎంపీపీ కీర్తనాకిషన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుస్కరించుకొని కొమురవెల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులను ఎంపీపీ సన్మానించారు. అనతరం మహిళా ఉపాధ్యాయులతో కలిసి ఎంపీపీ కీర్తనను ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

లద్నూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని లద్నూర్‌లో మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు, సీడీఎఫ్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడికంటి సుదర్శన్, జీడికంటి సురేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, పాలకేంద్రం చైర్మన్ రాపాక బుచ్చిరెడ్డి, నాయకులు దండు సోమన్న, కాసర్ల కనకరాజు, బెడద కుమారస్వామి పాల్గొన్నారు.

మహిళల హక్కులను హరిస్తున్న బీజేపీ

చేర్యాలలో జెండాను ఆవిష్కరిస్తున్న ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి శారద

చేర్యాల, మార్చి 12 : కేంద్రంలోని బీజేపీ సర్కారు మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్తిని శారద ఆరోపించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా కార్యాలయం వద్ద జెండాను శారద ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఇప్పకాయల శోభ, అధ్యక్షురాలు ఇర్రి లావణ్య, నూర్బీ, భవాని, కనకవ్వ, భాగ్య, చంద్రకళ, రమ, పద్మ, పోచవ్వ, మమత, అలేఖ్య, బాలామణి పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్

చేర్యాల, మార్చి12 : చేర్యాల మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ రమేశ్ గతంలో పనిచేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో అవకతవకలకు పాల్పడినట్లు పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన సంబంధితశాఖ అధికారులు అతడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. ఇటీవల చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా విధుల్లో చేరిన రమేశ్ సస్పెన్షన్‌కు గురికావడం స్థానికంగా చర్చనీయాంగా మారింది.

అక్రమ కట్టడాల తొలిగింపు

సిద్దిపేట, మార్చి 12: సిద్దిపేట పట్టణ పరిధిలోని ఏడో వార్డు గణపతికుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలను అధికారులు మంగళవారం తొలిగించారు. స్థానిక మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని (సర్వేనంబర్ 1863 లో ఎనిమిది ఎకరాల 13 గుంటల భూమి) గణపతి కుంటలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను మున్సిపల్, రెవెన్యూ అధికారులు కుల్చి వేశారు. గణపతి కుంట వద్ద ఓ కుటుంబ సభ్యులు గత కొన్నేండ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కమిషనర్ ప్రసన్నరాణి, చైర్ పర్సన్ మంజులారాజనర్సు, తహసీల్దార్ గణపతి కుంటను సందర్శించి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన షెడ్లు సైతం తొలిగించారు.

హుస్నాబాద్‌టౌన్: 20వవార్డు నుంచి కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్ ఆధ్వర్యంలో వెళ్తున్న నేతలు

బెజ్జంకి: కదనభేరి సమావేశానికి తరలివెళ్తున్న నాయకులు

హుస్నాబాద్ : కరీంనగర్ కదనభేరి సభలో మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌తో సెల్ఫీ తీసుకుంటున్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్

కదిలిన గులాబీదండు

కరీంనగర్ కదనభేరి సభకు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

హుస్నాబాద్, మార్చి 12: కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ కదనభేరి సభకు హుస్నాబాద్ నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు మహిళలు, యువకులు వివిధ వాహనాల్లో జై తెలంగాణ నినాదాలు చేస్తూ సభకు చేరుకున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నుంచి అధిక సంఖ్యలో కరీంనగర్ సభకు వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు.

హుస్నాబాద్‌టౌన్: కరీంనగర్ బీఆర్ఎస్ కదనభేరికి బయలుదేరుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: భాష నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మంగళవారం ధూళిమిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయ వాసవి అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ. 50వేల విలువ చేసే లైబ్రరీ పుస్తకాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింహారెడ్డి, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతి వీఆర్వోకు ఏడాది జైలు

సిద్దిపేట రూరల్, మార్చి12 : లంచం డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన కేసులో సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాల వీఆర్వోగా పని చేసిన జి.హనుమంతరావుకు ఏసీబీ కోర్టు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది. వివరాలిలా ఉన్నాయి.. ఇర్కోడుకు చెందిన ఫిర్యాదుదారుడి భార్యకు పహాణీలు జారీ చేసేందుకు వీఆర్వో డబ్బులు డిమాండ్ చేశాడు. సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడు వీఆర్వో భార్యకు డబ్బులు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా 2009లో పట్టుకొని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. 2009 నుంచి కోర్టులో కేసు విచారణ సాగుతోంది. చివరగా కేసును విచారించిన హైదరాబాద్ ఏసీబీ కోర్టు వీఆర్వోను నిందితుడిగా తేల్చి తుది తీర్పును వెలువరించారు. నేరం రుజువుకావడంతో వీఆర్వోకు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.5 వేలు జరిమానా విధించింది. జరిమానా కట్టని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. నిందితుడి భార్యను ఫిర్యాదుదారుడి దయతో విడిచిపెట్టారు.

ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

గజ్వేల్, మార్చి 12 : విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని పట్టణ సీఐ సైదా అన్నారు. మంగళవారం అహ్మదీపూర్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు అవకాశం ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపాలి

ధూళిమిట్ట తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కొండపాక (కుకునూరుపల్లి), మార్చి 12 : ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు నీళ్లు ఇచ్చి ఆదుకోవాలని మంగళవారం సీపీఎం కొండపాక ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయంలో భూగర్భజాలాలు తగ్గి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే దేవాదుల పైపులైన్ ద్వారా తపాస్‌పల్లి రిజర్వాయర్ నింపి అనంతరం కొండపాక మండలంలోని చెరువులు, కుంటలు నింపాలన్నారు. తహసీల్దార్ దిలీప్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు కొమురవెల్లి కనకయ్య, రవీంద్రాచారి, ప్రభాకర్, కనకాచారి, అయిలయ్య, కొమరయ్య, గడ్డమీది అయిలయ్య, నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని చెరువు, కుంటలను గోదావరి జలాలతో నింపాలని కోరుతూ సీపీఎం మండల కమిటీల ఆధ్వర్యంలో మద్దూరు, ధూళిమిట్టలో ధర్నాలు నిర్వహించి తహసీల్దార్ అనంతరెడ్డి, ఆర్ఐ ఐలయ్యకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పొలాలన్నీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, నాయకులు ఎండీ షఫీ, పిట్టల నరేశ్, జక్కుల ఎల్లయ్య, పోతిరెడ్డి రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

సిద్దిపేటరూరల్, మార్చి 13 : సిద్దిపేట రూరల్ మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శ్రీదేవీచందర్‌రావు కోరారు. మంగళవారం రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేండ్ల పదవికాలంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హులకు అందేలా చూడాలని అధికారులను కోరారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. పలువురు అధికారులు శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీలను అధికారులు, తోటి ప్రజాప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీ లత, తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, మార్చి 12 : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ తలారి కీర్తనాకిషన్ అన్నారు. మంగళవారం కొమురవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని, ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్, సీడీపీవో శారద, ఎంపీడీవో కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల అంగడికి మస్తు డిమాండ్

- రూ. కోటి ఇరవై లక్షల ఇరవైవేలు పలికిన ధర

హుస్నాబాద్ మున్సిపల్‌లో నిర్వహిస్తున్న పశువుల అంగడి వేలంలో ప్రజాప్రతినిధులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 12: హుస్నాబాద్ (తైబజార్) పశువుల అంగడివేలం ధర భారీగా పలికింది. గత ఏడాది 80లక్షలు ఉన్న అంగడి వేలం ఈ ఏడాది కోటి ఇరవై లక్షల ఇరవై వేలు పలకడం విశేషం. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అధ్యక్షతన వేలం పాట నిర్వహించారు.వేలం పాటలో అంగడి కాంట్రాక్టును కోటిఇరవైలక్షల ఇరవై వేల రూపాయలకు కరీంనగర్ జిల్లా గంగాధర్‌కు చెందిన రుద్రాక్ష శ్రీనివాస్ దక్కించుకున్నారు. అంగడివేలం పాటలో పాల్గొనేందుకు ఇరవై మూడుమంది దరఖాస్తు చేసుకోగా వేలం పాటకు 21మంది హాజరయ్యారు. మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు పెరుక భాగ్యారెడ్డి, జనగామ రత్నమాల, బొజ్జ హరీశ్, దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, వల్లపు రాజు, మ్యాదరబోయిన వేణు, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు శంకర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్ఐ జాలిగాం శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం పాల్గొన్నారు.

జాతర హుండీ లెక్కింపు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: ధూళిమిట్ట మండలంలోని కూటిగల్‌లో గత నెల 21 నుంచి 24 వరకు జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన హుండీని మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమిటీ సభ్యులు లెక్కించారు. హుండీ ద్వారా రూ. 1,04, 511 నగదు లభించినట్లు జాతర కమిటీ చైర్మన్ కొండూరి శ్రీనివాస్ తెలిపారు. బంగారం, వెండి ఆభరణాలు కూడా వచ్చాయన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

కొమురవెల్లి, మార్చి 12 : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొమురవెల్లితో పాటు ఐనాపూర్, పోసాన్‌పల్లి, లెనిన్ నగర్ గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, ఎస్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, మండల నాయకులు మహదేవుడి శ్రీనివాస్, ఎంపీటీసీలు లింగంపల్లి కవిత, కొయ్యడ రాజమణి, మల్లన్న పాలక మండలి సభ్యులు శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, నర్సింహులు, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీని సక్రమంగా అమలు చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి12: ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి కోరారు. మంగళవారం మద్దూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధిహామీ 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులపై జరిగిన సోషల్ ఆడిట్ వివరాలను గ్రామ సోషల్ ఆడిటర్లు నివేదించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. సమావేశంలో అడిషనల్ పీడీ బాలకృష్ణ, ఎంపీడీవోలు రామ్మోహన్, శ్రీనివాస్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆచార్య ఉదయనకు భారతీయ హిందీ సేవా అవార్డు

అవార్డు అందుకుంటున్న ఆచార్య ఉదయన

గజ్వేల్, మార్చి 12: సాహిత్య అకాడమీ ముంబయి వారి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గజ్వేల్ మండలం పిడిచెడ్‌లోని నిగమ నిడమ వేద గురుకుల నిర్వాహకుడు ఆచార్య ఉదయన మీమాంసకు భారతీయ హిందీ సేవా అవార్డు వరించింది. అవార్డుతోపాటు రూ.లక్ష నగదును ముంబయిలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24కు అవార్డు మొదటగా అందజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.

విద్య ద్వారానే బంగారు భవిష్యత్

రాయపోల్,మార్చి 12: విద్య ద్వారానే బంగారు భవిష్యత్ ఉంటుందని దౌల్తాబాద్ మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల బాలుర ప్రిన్సిపాల్ బాబు అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో భారత రాజ్యంగ గణతంత్ర రాజ్యంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీబీఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, పీఈటీ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

గాగిళ్లాపూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం

మద్దూరు (ధూళిమిట్ట), మార్చి12 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ శివాలయంలో ధ్వజస్తంభ, నాగ, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆరో వార్షికోత్సవంలో భాగంగా తెల్లవారుజామున శివుడికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు తాటికొండ ఆగాచారి వైదిక నిర్వహణలో అర్చకులు విఠల్, అజయ్ రుద్ర హోమం జరిపించారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి, నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా ఉమామహేశ్వర్ల రథోత్సవం

మర్కూక్, మార్చి12 : మండలంలోని అంగడికిష్టాపూర్ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం ఉమామహేశ్వర రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో పార్వతీపరమేశ్వరులకు విశేష పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం ఆలయ గర్భగుడి నుంచి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆది దంపతుల విగ్రహాలను రథంపైకి ఎక్కించి భక్తజనుల మధ్య మండపం వరకు ఊరేగించారు. ఆదిదంపతుల రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, ఎంపీటీసీ నరేందర్, కొండల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట టౌన్,మార్చి 12 : బీసీ స్టడీ సర్కిల్ ద్వారా హైదరాబాద్‌లో బ్యాంకింగ్ ఉద్యోగాలకు రెండు నెలల ఆన్‌లైన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నామని రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కృష్ణదయాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పకుండా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ నెల 15 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు కేవలం బీసీ అభ్యర్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఈ నెల 31న మెదక్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో టెస్ట్ నిర్వహిస్తామన్నారు. అర్హులైన అభ్యర్థులు www. tsbcs tudycircle. cgg.gov. inలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 08457-224941 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

డీఎస్సీకి ఉచిత శిక్షణ

సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ సెంటర్‌లో డీఎస్సీకి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్: 99902430 95 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

అభయజ్యోతిలో అన్నదానం

సిద్దిపేట టౌన్,మార్చి 12 : మానసిక దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపాలని సిద్దిపేట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి అన్నారు.సిద్దిపేట అభయజ్యోతి మానసిక దివ్యాంగుల పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించి అన్నదానం చేశారు. అనంతరం వారికి కిరాణా సామగ్రి, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. అంతకు ముందు గోశాలలో గోవులకు ఆహారం అందించారు. రజని, వీరేశం, హర్షిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయ పాలక మండలి నియామకం

చేర్యాల, మార్చి 12 : మండలంలోని నాగపురి నల్లపోచమ్మ ఆలయ పాలక మండలిని ప్రభుత్వం నియమించింది. చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన అందె విజయలక్ష్మి(గురువన్నపేట), అరుట్ల వినీత్ (కడవేర్గు),గూడెపు మహేశ్(నాగపురి), కె.వెంకటస్వామి(పోతిరెడ్డిపల్లి), శనిగరం సత్తయ్య (నల్లపోచమ్మ ఆలయ అర్చకుడు)తో దేవాదాయశాఖ నియమించింది. మంగళవారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు ఆలయ